



# ముగిసిన ప్రచారం

- ఢీ అంటే ఢీకి సిద్ధంగా ఉన్న అభ్యర్థులు
- హమ్మయ్య మైకుల సౌండ్ పోయింది రాబాబు
- మొదలైన సైలెంట్ భేటీలు
- 11న పోలింగ్.
- 13న కౌంటింగ్..
- గెలుపు ఎవరిని వరించేనో!

**మున్సిపల్ ఎన్నికల ప్రచారం అధికారికంగా ముగిసింది. 48 గంటల సైలెంట్ పిరియడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో మైకులు మూగబోయాయి. ర్యాలీలు, సభలు నిలిచిపోయాయి. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి ప్రచారం జరగకుండా ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు చేపట్టింది. ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అనంతరం 13న ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమవుతుంది. కానీ రాజకీయ వాతావరణ మాత్రం మరింత వేడెక్కింది. ప్రచార గడువు ముగియడంతో అభ్యర్థులను బహిరంగ సభలను కాకుండా రహస్యంగా వ్యూహాలను రచిస్తూ ముందుకు పోతున్నారు. గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం ముగించుకుని వ్యక్తిగత భేటీలు అంతర్గత ఒప్పందాలు కదలికలతో సైలెంట్ క్యాంపెనింగ్ మొదలుపెట్టారు. మొదటిసారిగా గుమ్మడిదల మున్సిపాలిటీ జరుగుతున్న ఎన్నికలలో మున్సిపల్ పీఠం ఏ పార్టీ ఖాతాలో జమవుతుందోనని చర్చనీ అంశంగా మారింది.**

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 9 (సిరి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల పోరు ముగింపు కు చేరుకుంది. గత వారం రోజులుగా గ్రామాలలో విస్తృత ప్రచారం కొనసాగించడం జరిగినప్పటికీ సోమవారంతో అధికారికంగా ప్రచార పర్వానికి ముగింపు పలకడం జరిగింది. గత ఐదు రోజులుగా గ్రామాలలో మైకుల శబ్దంతో చెవులు చిల్లు మనిపించే శబ్దాలను ఒక్కసారిగా మూగబోయినాయి. కానీ రాజకీయ వాతావరణ మాత్రం మరింత వేడెక్కింది. ప్రచార గడువు ముగియడంతో అభ్యర్థులను బహిరంగ సభలను కాకుండా రహస్యంగా వ్యూహాలను రచిస్తూ ముందుకు పోతున్నారు. గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం ముగించుకుని వ్యక్తిగత భేటీలు అంతర్గత ఒప్పందాలు కదలికలతో సైలెంట్ క్యాంపెనింగ్ మొదలుపెట్టారు. మొదటిసారిగా గుమ్మడిదల మున్సిపాలిటీ జరుగుతున్న ఎన్నికలలో మున్సిపల్ పీఠం ఏ పార్టీ ఖాతాలో జమవుతుందోనని చర్చనీ అంశంగా మారింది. మొదటిసారిగా వార్డు సభ్యులకు బదులు వార్డ్ కౌన్సిలర్లుగా పోటీ చేసి కౌన్సిలర్ గా గెలవాలని పట్టుదలతో ముందస్తు రచనలు చేస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్న వార్డులలో ప్రధాన పార్టీ అభ్యర్థులకు కంటిమీద కునుక్కు లేకుండా పోయింది. ఈ స్వతంత్ర అభ్యర్థులు ప్రధాన పార్టీలకు సంబంధించిన ఓట్లను చీల్చడం మూలాన ఓడిపోతామని భయం ఉందని చర్చించుకుంటున్నారు. కొన్ని ప్రాంతాలలో మద్యం డబ్బుతో పాటు బిర్యాని ప్యాకెట్లను సైతం పంపిణీ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ గత వారం రోజులుగా కూలీ పనికి సైతం మహిళలు పోకుండా అభ్యర్థుల వెంబడి ప్రచారానికి మద్దతు ఇస్తున్నారు. గత వారం రోజులుగా ఓటర్లు జోష్ లో ఉన్నారు.

### హమ్మయ్య మైకుల సౌండ్ పోయింది రా బాబు

గత ఐదు రోజులుగా గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికలలో విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నందున అభ్యర్థుల ప్రచారంతోపాటు ముమ్మరంగా వాహనాలకు మైకులు కట్టి ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులందరూ వాహనాలకు మైకులను ఏర్పాటు చేసుకొని తమ గుర్తుకు ఓటు వేయాలి అంటూ పాటల రూపంలో వీధుల గుండా తిరగడం జరిగింది. ఆ శబ్దానికి చెవులు చిల్లుమనిపించాయి. ఎన్నికల ప్రచారం ముగింపు కావడంతో ఒక్కసారిగా మైకుల శబ్దం వినిపించకుండా పోయింది. దీనితో హమ్మయ్య ఒక్కసారిగా శబ్దాలు ఆగిపోయాయి అంటూ ఓటర్లు అనుకుంటున్నారు.

# వలసపోయిన ఓటర్లపై ప్రధాన పార్టీల దృష్టి

- నానా తంటాలు పడుతున్న ప్రధాన పార్టీ
- మిత్రులు, బంధువులతో ఫోన్ నెంబర్ల సేకరణ
- రావడానికి ముందస్తుగా రిజర్వేషన్లు
- వార్డులలో కీలకం కానున్న వలస ఓటర్లు

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 9 ( సిరి న్యూస్)** గుమ్మడిదల పారిశ్రామిక వాడ ప్రాంతం కావడంతో ఇతర ప్రాంతాల నుండి పరిశ్రమల్లో పని చేయడానికి వచ్చిన ప్రజలు ఇక్కడ ఓటు హక్కును ఏర్పాటు చేస్తున్నారు. చాలా సంవత్సరాల నుండి పరిశ్రమలో పనిచేసుకుంటూ జీవనోపాధి పొందుతూ ఎక్కడ ఉండిపోయారు దీంతో ఓటర్ కార్డు తో పాటు రేషన్ కార్డు తీసుకున్నారు.

తెలంగాణ ఆంధ్ర విడిపోయిన అనంతరం చాలామంది ఇక్కడ జీవనోపాధి కోసం వచ్చిన ప్రజలు తిరిగి సొంత గ్రామాలకు వెళ్ళిపోవడం జరిగింది. దీంతో వారి ఓటు హక్కు ఇక్కడే ఉన్నాయి. ప్రస్తుతం గుమ్మడిదల నూతన మున్సిపాలిటీ కావడంతో ఈనెల 11న జరగనున్న ఎన్నికలలో సందర్భంగా ఆ ఓటర్లను ఓటు హక్కు వినియోగించుకుని ఎందుకు పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారు. ఎక్కడెక్కడ ఉన్నారన్న విషయమై ఆరా తీస్తున్నారు. తమ వార్డులలో ఉన్న అభ్యర్థులు స్థానికంగా లేకపోవడంతో పాటు ఇతర ప్రాంతాలలో జీవనోపాధి పొందుతున్న వారి ఓట్లను సైతం ఓటర్ లిస్ట్ లో పొందుపరిచారు. ఎవరు ఇతర ప్రాంతాలలో ఉన్నారు వారి మిత్రులు, బంధువుల సహకారంతో ఓటు వేయించుకునేందుకు ప్రధాన పార్టీల నేతలు నానా తంటాలు పడుతున్నారు. గతంలో జీవనోపాధి కోసమై ఇక్కడికి వచ్చిన ఆంధ్ర ప్రాంత ప్రజల ఓట్లు ప్రధానంగా కీలకం కానున్నాయి. ప్రస్తుతం వారు కొందరు స్థానికంగా ఉన్నప్పటికీ మరి కొందరు ఆంధ్ర ప్రాంతానికి వెళ్లిపోవడం జరిగింది. అయినప్పటికీ వారి ఓట్లు ఇక్కడే ఉన్నాయి. గత పంచాయతీ ఎన్నికలలో ఒక్క ఓటుతో గెలిచిన సర్పంచ్ లు, వాడు మెంబర్లు ఉన్నారు.<

దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క ఓటు విలువైనదేనని వారి రాక కోసం రిజర్వేషన్ చేయించుకునేందుకు డబ్బులను సైతం సమకూర్చడం జరిగింది. 11న జరిగే ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారు సైతం రావడానికి ఉత్సాహం చూపుతున్నారు. చాలా రోజుల తర్వాత రావడం వల్ల తమ పాత బంధుత్వం తో పాటు స్నేహితులు కలుస్తారని ఆశతో వస్తున్నట్లు వారు తెలిపారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్ లిస్టులో ఉన్న జాబితాను ప్రత్యేకంగా తయారు చేసుకున్నారు.

వారిని రప్పించేందుకు కొంతమందికి బాధ్యతలను అప్పగించారు. ఉద్యోగులు ఉపాధి రీత్యా పలు ప్రాంతాల నివాస ఉంటున్నారు. ఇప్పటికే ఫోన్లలో వారితో తమ గుర్తుతోపాటు మేము నిలబడ్డాము మీరు రండి అంటూ రోజు ఫోన్లు చేస్తున్నారు. ఆంధ్ర ప్రాంతంలో ఉన్నవారికి ట్రైన్ రిజర్వేషన్ తో పాటు బస్సు రిజర్వేషన్స్ సైతం ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చిన తర్వాత వారు ఉండనీకి కొంతమందికి వసతులు సైతం ఏర్పాటు చేసినారు.